www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 289 | సోమవారం, 16 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 289 | MONDAY, MARCH 16, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## 22 నుంచి రైతు భరోసా



- 3 విడతల్లో 9వేల కోట్ల నగదు బదిలీకి ప్రభుత్వ నిర్ణయం..
- ఎకరానికి రూ.6వేలు చొప్పున పెట్టుబడి సాయం

2 లో..

# మతతత్వ శక్తుల మాటల మాయలో పడొద్దు

- ఇది మన ప్రభుత్వం.. నేను మీ సోదరుడిని..
- ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు కావాలి.
- అన్ని మతాలు ఒక్కటైతేనే రాష్ట్రాభివృద్ధి
- రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందులో రేవంత్



పూర్తి వివరాలు 2లో..



2 లో..

## నేటి నుంచి అసెంబ్లీ

- గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- గవర్నర్, సీఎం చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- ఆరు గ్యారంటీలు, మూసీ అభివృద్ధి, డ్రగ్స్ కట్టడి పైనా చర్చించే అవకాశం

# కటకటాల్లోకి రోహిత్‌రెడ్డి



## డ్రగ్స్ కేసులో మాజీ ఎమ్మెల్యేకు 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

- ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్‌శర్మకూ జైలు..
- కాల్పుల ఘటనే ప్రధానాంశంగా ఈ కేసులో ఈ ముగ్గురికీ రిమాండ్?
- ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ సహా మొత్తం ఆరుగురికి డ్రగ్ పాజిటివ్
- ఎంపీ సహా ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 15:

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కటకటాల్లోకి వెళ్లారు. రోహిత్‌రెడ్డితోపాటు డ్రగ్స్ పార్టీలో పాల్గొని నిర్ధారణ పరీక్షలో పాజిటివ్‌గా తేలిన ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఈ ముగ్గురిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. డ్రగ్స్ పార్టీలో మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకోగా.. వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. వీరిలో ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే మహేశ్‌కుమార్‌తోపాటు మిగిలిన నిందితులందరికీ పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించివేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌పై శనివారం రాత్రి ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు కలిసి దాడులు నిర్వహించడం, ఈ సందర్భంగా కాల్పులు కూడా చోటు చేసుకోవడం తెలిసిందే. కాగా, ఫాంహౌసలో డ్రగ్స్ పార్టీ జరుపుకొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున వారందరినీ ఫాంహౌస్ నుంచి తరలించిన పోలీసులు.. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌కు కాకుండా ఫ్యూచర్ సిటీ పరిధిలోని శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడే మిగతా 2లో..

# నేను డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ..

- బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం దురదృష్టకరం
- ఇలాంటి వాటికి నేను పూర్తి వ్యతిరేకం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 15:

డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులే మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు డ్రగ్స్ వినియోగాన్ని బీఆర్‌ఎస్ కూడా తీవ్రంగా ఖండిస్తుందని కేటీఆర్ తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, అక్రమంగా విక్రయించినా, వారికి ఎలాంటి రాజకీయ పలుకుబడి ఉన్నప్పటికీ వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని మిగతా 2లో..






సంపుటి: 1 సంచిక: 289 వార్త వేదిక సూర్య సోమవారం, 16 మార్చి, 2026





# మతతత్వ శక్తుల మాటల మాయలో పడొద్దు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 15:

'ఇది మన ప్రభుత్వం.. నేను మీ సోదరుడిని.. ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు కావాలి. మన అందరి మధ్యలో మంట పెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారు. వారి మాటల మాయలో పడొద్దు. హిందు, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు.. మనమందరం సోదరులం. మనం కలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది. రాష్ట్ర మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందుకు హాజరైన సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. విలువలు గుర్తు చేసే పవిత్ర మాసం రంజాన్ అన్నారు. ప్రజల్లో సఖ్యత భావం రావాలని, అన్ని మతాల మధ్య సామరస్యం కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు. ఇదే ఎల్బీస్టేడియంలో క్రికెట్ ఆడిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని, 4శాతం రిజర్వేషన్లలో కీలకపాత్ర పోషించిన షబ్బీర్ అలీని ప్రభుత్వ



సలహాదారుగా నియమించామని గుర్తు చేశారు. అలాగే, 8 మంది మైనార్టీలను వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమించామని, క్రికెట్ ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచిన మహ్మద్ సిరాజ్‌ను డీఎస్పీగా నియమించామని, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగంతోపాటు రూ. 2కోట్ల ఆర్థిక సాయం అందించామని సీఎం వివరించారు. ప్రతీ సంక్షేమ కార్యక్రమంలో మైనార్టీలకు సింహభాగం కేటాయిస్తున్నామని చెప్పారు. సోదరభావం, సమానత్వాన్ని బోధించే ఖురాన్‌ను చదవాలని, ఆచరించాలని సీఎం ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. సమీకృత గురుకులాలతో మైనార్టీలకు లబ్ధి జరగబోతోందన్నారు. 4శాతం రిజ్వేషన్లతో గత 18 ఏళ్లలో రాష్ట్రంలో 22 లక్షల మంది ముస్లింలకు లబ్ధి జరిగిందని, అనేకమంది ఉన్నత విద్య అభ్యసించారని చెప్పారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 90 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే.. మైనార్టీలకూ లబ్ధి జరిగిందన్నారు. ప్రజల మధ్య గొడవలు సృష్టించేందుకు కొన్ని శక్తులు నిత్యం కుట్రలు చేస్తున్నాయని, రాష్ట్రంలో వారి ఆలోచనలు విజయవంతం కావని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని షబ్బీర్ అలీ కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 15:

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11.45 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు. ప్రసంగానికి ముందు.. అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహం పక్కన ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గవర్నర్ శుక్లా ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత సభ మంగళవారానికి వాయిదా పడనుంది. ఆ తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన శాసనసభ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) భేటీ అవుతుంది. బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన అజెండా ఈ సమావేశంలో ఖరారు కానుంది. మంగళ, బుధ వారాల్లో.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన చర్చ, సమాధానం ఉంటాయి. 19న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విరామం ఇవ్వనున్నారు. ఆ తర్వాత రోజు.. అంటే 20న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టే ఆస్కారం ఉంది. అయితే రంజాన్ పండుగ ఏరోజు వస్తుందన్న దానిపై ఇది ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. ఈ నెల 31లోపు బడ్జెట్‌పైన, శాఖల పద్దులపైన చర్చలను పూర్తి చేసి ద్రవ్య వినిమయ బిల్లునూ ప్రభుత్వం ఆమోదించుకోనుంది. ఆ తర్వాత సమావేశాలను కొనసాగించాలా లేక ముగించాలా అన్నది బీఏసీ భేటీలో నిర్ణయించనున్నారు. కాగా.. ఈ బడ్జెట్ సమావేశాలకు మరో ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. శాసనమండలి బడ్జెట్ సమావేశాలు పునరుద్ధరించిన శాసనమండలి హాల్లో జరగనున్నాయి. ఇటీవలే ఈ హాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. కాగా.. బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ శుక్లాను రాష్ట్రప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానించారు.

### ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై వాడీవేడిగా సమావేశాలు

పలు అంశాలపై చర్చకు అధికార, ప్రతిపక్షాలు అస్త్ర, శస్త్రాలతో సిద్ధమవుతున్న నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. ముఖ్యం గా ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపైన ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామంటూ ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేఎల్పీ భేటీ కూడా నిర్ణయించింది. ఇలా ఒకే అంశంపైబీఆర్ఎస్, బీజేపీలు శాసనసభ వేదికగా సర్కారును నిలదీయనుండటం ఆసక్తికరంగా మారింది. అయితే కౌంటర్‌గా.. బీఆర్ఎస్ ఎన్నికల హామీలను.. పదేళ్ల పాలనలో అవి ఏ మేరకు అమలయ్యాయన్నదానిపైన.. ఆ ఆ పార్టీని నిలదీసేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇదే వేదికగా.. మోదీ ఎన్నికల హామీల అమలుపైనా ప్రశ్నించే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీటితోపాటు.. పలు ప్రజా సమస్యలు, రైతులు, ఉద్యోగుల సమస్యలపైన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ సిద్ధమవుతున్నాయి. ఆయా అంశాలపై సమాధానం ఇచ్చేందుకు అధికార పక్షం కూడా సమాయత్తమవుతోంది. ఇక.. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌పై ఈగల్ టీమ్ దాడి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు పలువురు డ్రగ్స్ తీసుకున్నట్లుగా తేలిన నేపథ్యంలో రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడిపైనా చర్చ చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు వ్యూహాత్మకంగా ఈ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చే ఆస్కారం ఉందంటున్నారు. ఇక మూసీ అభివృద్ధి ప్రణాళికపైనా శాసనసభలో చర్చ పెట్టి విపక్షాల అభిప్రాయాలను తీసుకుంటామని సీఎం రేవంత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ ప్రణాళికను తప్పుపడుతూ కేటీఆర్ ఇప్పటికే ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. బీజేపీ సైతం ఈ ప్రాజెక్టును తప్పుపడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మూసీ అభివృద్ధి ప్రణాళికపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడిగా చర్చ జరిగే ఆస్కారం ఉంది.

### మధ్యాహ్నం 2గంటలకు కాంగ్రెస్ శాసనసభాపక్షం భేటీ

అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను నిర్ణయించుకునేందుకు.. సీఎం రేవంత్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షం సోమవారం భేటీ కానుంది. అసెంబ్లీ కమిటీ హాల్లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సమావేశంలో మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్ ఘటన నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం ఆత్మరక్షణలో పడిందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అలాగే రైతుబంధు నిధులను విడుదల చేయనున్న నేపథ్యంలో వివిధ అంశాలకు సంబంధించి.. బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగాలనే వ్యూహాన్నే అనుసరించాలన్న భావనలో ఉంది. కాగా.. సమావేశాల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై ఆదివారం అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్‌లో సమీక్షాసమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. ఈసారి నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు ఒకే ప్రాంగణంలో జరుగుతున్నందున అదనపు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు తక్షణమే సమాధానాలు పంపాలని అధికారులను, సమావేశాల సమయంలో ధర్నాలు, 'చలో అసెంబ్లీ' వంటి కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆయన కోరారు. సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారం అందిస్తామని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచీ ప్రత్యేక అధికారిని నియమిస్తామని వెల్లడించారు.





# 22 నుంచి యాసంగి రైతు భరోసా

- 3 విడతల్లో 9వేల కోట్ల నగదు బదిలీకి ప్రభుత్వ నిర్ణయం
- ఎకరానికి రూ.6వేలు చొప్పున పెట్టుబడి సాయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి15:

రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా'పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు. అదే రోజున రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారు. రైతు భరోసా నిధుల బదిలీని ప్రభుత్వం మూడు విడతలుగా చేయనుంది. తొలి విడతగా ఈ నెల 22 నుంచి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకిరూ.3,590 కోట్ల నగదు బదిలీ చేయనున్నారు. మొదటి రోజు ఒక ఎకరం భూ విస్తీర్ణం ఉన్న రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేస్తారు. అనంతరం మూడు వారాల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు జమ చేయనుంది. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మిగిలిన రూ.2,760 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా, రైతు భరోసా నిధుల విడుదలపై నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని మరోసారి రుజువైందని తుమ్మల పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి

- హామీల అమలులో వైఫల్యం, వెలుగుమట్లపై చర్చకు పట్టుబడదాం
- బీజేఎల్పీ భేటీలో నిర్ణయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి15:

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ సర్కారు వైఫల్యంపై చర్చకు పట్టుబట్టాలని బీజేఎల్పీ సమావేశం నిర్ణయించింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేయనున్నది. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపైనా చర్చించాలని కోరాలని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన బీజేఎల్పీ సమావేశం అభిప్రాయపడింది. సమావేశానికి హాజరైన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మండలిలో బీజేపీ నేత ఎ.వి.ఎన్.రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

# ఐదు అసెంబ్లీలకు మోగిన నగారా

- కేరళ, అస్సాం, పుదుచ్చేరికి ఏప్రిల్ 9న, తమిళనాడుకు 23న ఒకే దశలో పోలింగ్
- బెంగాల్‌కు రెండు విడతల్లో ఎన్నికలు
- ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్
- మే 4న అన్ని రాష్ట్రాల ఫలితాలు ప్రకటన
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ5: దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరుగనున్నాయి. తమిళనాడులో కూడా ఒక దశలో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రం రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29న ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ఐదు రాష్ట్రాలు, యూటీల్లోని మొత్తం 824 శాసనసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని, 17.4 కోట్ల మంది ఓటర్లు ఓటు వేయనున్నారని వెల్లడించారు. ఎన్నికల్లో పారదర్శకత పెంచేందుకు గత ఏడాది కాలంలో ఈసీ అనేక చర్యలు చేపట్టినట్టు చెప్పారు. అందులో భాగంగానే, అర్హుడు కాని ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో ఉండకుండా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టినట్టు వివరించారు. అలాగే మొబైల్ ఫోన్లను పోలింగ్ కేంద్రాల వెలుపల ఉంచుతామని, ఓటింగ్ తర్వాత వాటిని తీసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఈ రాష్ట్రాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఓట్ల కౌంటింగ్‌లో పారదర్శకత పెంచేందుకు పలు చర్యలు చేపట్టినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ పూర్తయ్యే రెండు రౌండ్లకు ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి చేస్తామని చెప్పారు. కౌంటింగ్ పూర్తయిన 72 గంటల్లోగా, ఎన్నికలకు సంబంధించిన మొత్తం గణాంకాలను ఈసీఐనెట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న, తమిళనాడు మే 10, అస్సాం మే 20, కేరళ మే 23, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగియనున్నది.

# కటకటాల్లోకి రోహిత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వారిని విచారించి.. ఆ తరువాత హైదరాబాద్‌కు తీసుకెళ్లి డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అయితే ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిందితులు ఎక్కడున్నారన్న అంశంపై హైడ్రామా కొనసాగింది. అసలు ఏం జరుగుతుందో తెలియకుండా పోలీసులు జాగ్రత్త వహించారు. అయితే కేసు నమోదు చేసిన పోలీసులు గంట గంటకూ విచారణ నివేదికను సవరించారు. ఫాంహౌస్‌లో పార్టీలో పాల్గొన్నవారు డ్రగ్స్ తీసుకున్నట్లు తెలియడంతో శనివారం రాత్రే అందరికీ యూరిన్ పరీక్షలు నిర్వహిచారు. ఇందులో రోహిత్‌రెడ్డితోపాటు మరికొందరికి పాజిటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం రక్త పరీక్షలు నిర్వహించగా.. రోహిత్‌రెడ్డి, ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్‌తోపాటు రోహిత్‌రెడ్డి సోదరుడు రితేష్‌రెడ్డి, నమిత్‌శర్మ, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. నెగిటివ్ వచ్చిన వారిలో ఎం.రమేశ్, శ్రవణ్‌కుమార్, విజయ్‌కృష్ణ, సిలివేరి శరత్‌కుమార్, ప్రియాంకరెడ్డి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయా వ్యక్తుల మెటబాలిజం ఆధారంగా డ్రగ్స్ తీసుకున్నవారి శరీరంలో వాటి ఆనవాళ్లు యూరిన్‌లో ఆలస్యంగా బయట పడతాయని పోలీసులు





చెబుతున్నారు. ఫ్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చట్టం ప్రకారం రక్త పరీక్షల నమూనాల ఆధారంగానే కేసులు నమోదు చేయాల్సి ఉందని, ఆ మేరకే కేసులు నమోదు చేశామని అన్నారు. తాము ఫాంహౌస్‌కు వెళ్లిన సమయంలో నమిత్‌శర్మ అనే వ్యక్తి కాల్పులు జరిపాడని, అయితే తుపాకీ లైసెన్స్ రితేశ్‌రెడ్డి పేరిట ఉందని, కాల్పులు జరపాల్సిందిగా రోహిత్‌రెడ్డి చెప్పారని పోలీసులు తెలిపారు. ఈ ఆరోపణలపైనే ఈ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు చెబుతున్నారు. వీరు ముగ్గురిని ఆదివారం రాత్రి రాజేంద్రనగర్‌లోని ఉప్పరిపల్లి మెజిస్ట్రేట్ ఎందుట హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఎంపీ మహేశ్‌కుమార్‌తోపాటు మిగిలిన వారందరికీ పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చారు. పైలట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరిగిన పార్టీకి డ్రగ్స్ సరఫరా జరిగిన అంశంపై పోలీసులు మరిన్ని వివరాలు సేకరించారు. రోహిత్‌రెడ్డి పీఏ సిలివేరి శరత్‌కుమార్ ఇచ్చిన సమాచారంతోనే కౌశిక్ రవిని ప్రశ్నించారు. రెండు కొకైన్ ప్యాకెట్లను పార్టీకి వచ్చిన వారందరికీ పంచి మిగిలినది జేబులో పెట్టుకున్నానని శరత్‌కుమార్ పోలీస్‌లకు చెప్పాడు. కాగా, రోహిత్‌రెడ్డికి స్నేహితుడైన బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి.. సిమ్లా ట్రిప్‌లో గుర్తు తెలియని వ్యక్తి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు పోలీసుల విచారణలో తెలిపాడు. అతడు సిమ్లా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చినట్లు పోలీసులు కూడా నిర్ధారించారు. ఇదిలా ఉండగా.. పోలీసుల దాడి సమయంలో రోహిత్‌రెడ్డి పీఏ శ్రవణ్ తన వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లను ధ్వంసం చేసినట్లు తెలిసింది. ఇందులో ఒకటి రోహిత్‌రెడ్డి ఫోన్‌కాగా, మరొకటి శ్రవణ్‌ది. పరిస్థితి తీవ్రతను గమనించి సెల్‌ఫోన్లను నేలకేసి కొట్టి పగలగొట్టినట్లు సమాచారం. దీనిపై పోలీసులు శ్రవణ్‌ను విచారించారు.

# నేను డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ..

(మొదటి పేజీ తరువాయి)



సూచించారు. అయితే డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణమైన రాజకీయాలు అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ కేసును బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలకు వాడుతున్నారని విమర్శించారు. నేను ఎప్పుడైనా డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ పునరుద్ఘాటించారు. డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పానని గుర్తుచేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రతిపాదనను స్వాగిస్తున్నానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ముందుండి ఆదర్శంగా నిలబడాలన్నారు. ఇక, ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటంపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ఇకపై తన పేరును డ్రగ్స్ కేసులో అనవసరంగా లాగితే చట్టపరమైన నోటీసులు ఇస్తామని హెచ్చరించారు.







# పేదల ఆత్మగౌరవ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు
- పల్లెలైనా పట్టణాలైనా
- ప్రజాపాలనే ప్రగతి మార్గశీ
- ప్రతి ఇంటికి చేరుతున్న సంక్షేమం,
- ప్రతి వీధిలో జరుగుతున్న అభివృద్ధే అందుకు సాక్ష్యం..
- నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ మార్చి 15 (వార్త వేదిక సూర్య ):**
చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ జంగిటి లక్ష్మి దేవి – కృష్ణయ్య యాదవ్ కుమార్తె చైత్రిక మొదటి పుట్టినరోజు వేడుక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు చింతపల్లి టీవీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.కొమ్మగోని పద్మ – శ్రీను గౌడ్ కుమారుడు వివాహ వేడుకల్లో భాగంగా నేడు చింతపల్లి, మదనాపూర్ గేట్ సాగర్ రోడ్ సిద్దల దశరథ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను ఎమ్మెల్యే అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని తెలిపారు.కొత్త ఇంటిలో లబ్ధిదారులు



ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణ్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ హరి నాయక్,నాయకులు ముచర్ల గిరి, మల్లారెడ్డి,నరేందర్ రావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య,సర్పంచ్ కాసారపు శ్రీను,కార్యదర్శి కొండల్ యాదవ్, యువ నాయకులు రాజు యాదవ్,ఉప సర్పంచ్ అదిరాల కృష్ణయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం నుండి

# అన్ని విధాలుగా అండగా ఉంటాం

**నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ మార్చి 15 (వార్త వేదిక సూర్య ):**
మల్లేపల్లి నుండి చింతపల్లికి వెళ్తున్నా క్రమంలో వాసురాం తండా దగ్గర ఆటో – లారీ ఢీకొని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా,మరో 05మందికి తీవ్ర గాయాలై దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకొని 05మంది క్షతగాత్రులను పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్



**దేవరకొండ మార్చ్ 15 (వార్తా వేదిక సూర్య):**
చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఈరటి జంగమ్మ,యాదయ్య కుమారుడు ఈరటి బిక్షం యాదవ్ –సునితల వివాహ వేడుకల్లో, అలాగే ఊరే యాదయ్య గార్డెన్‌లో శివ కుమార్ –శివానిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో రాజు నాయక్, శ్రీను నాయక్, కిరణ్, పాపయ్య గౌడ్, ఈరటి శేఖర్, సిద్దగోని క్రిష్ణ,రమేష్, జైపాల్ నాయక్, మోగుతాల శంకర్, మోతిరాం నాయక్, చిన్ను, శేఖర్ ఈరటి, కుమ్మరి సాయిలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ మార్చి 15 (వార్త వేదిక సూర్య)**



హైదరాబాద్ నాగోల్ పిబిఆర్ కన్వెన్షన్ హాల్ జరిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏచ్చ శ్రీకాంత్–హరిణి దంపతుల కుమారుడు రుషీక్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని రిషిక్ నీ ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ దేవరకొండ నియోజక వర్గం రమేష్ నాయక్ మల్లయ్య రావుల వెంకటయ్య గురువయ్య రజిని శ్రీకాంత్ కోటేష్ ఎచ్చ శ్రీరాములు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






# శ్రీ భవాని బ్యాటర్స్ షాప్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, మార్చి 15 (వార్త వేదిక సూర్య):**
ఆదివారం చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామానికీ చెందిన అందుగుల చింటూ హైదారాబాద్ లోని బి యన్ రెడ్డి నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ భవాని బ్యాటర్స్ షాప్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రెబ్బన్ కట్ చేసి యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో జే ఎన్ ఆర్ సోషల్ మీడియా ఇంచార్జ్ మద్దిమడుగు కృష్ణ, చాట్ల శేఖర్, దండు అనిల్, రాంబాబు, ముత్యాలు, అనిల్, కుమార్, నవీన్, మరియు తదితరులు పాల్గొన్నారు.








# యేమిరెడ్డి అంతిరెడ్డి గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ మార్చి 15 (వార్త వేదిక సూర్య):**
పి ఏ పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేమిరెడ్డి అంతిరెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించగా ఆదివారం నాడు దశదినకర్మ సందర్భంగా అంతిరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మేడారం గ్రామానికి చెందిన గన్నెబోయిన





ముత్యాలు – రాములమ్మ కుమారుడు సైదయ్య – అఖిల గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో కాన్సీరామ్ 92వ జయంతి



**దేవరకొండ, మార్చి 15 (వార్త వేదిక సూర్య):**
బహుజన్ సమాజ్ పార్టీ నల్గొండ ఈసీ నెంబర్ జుట్టు సతీష్ ఆధ్వర్యంలో కాన్సిరాం 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారత రాజకీయ చాణిక్యుడు సోషల్ ఇంజనీరింగ్ పితామహుడు బహుజన సిద్ధాంతకర్త బహుజనుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత తరతరాల బానిసత్వంలో మగ్గిపోతున్న మాటకు విలువలేదు తనువుకు తహతు లేదు అంతిమంగా బతుకుకు భరోసా లేదు సామాజిక సమానత్వం సామాజిక ప్రజా స్వామ్యం అను నినాదంతో దళిత బహుజన వర్గాలను సంఘటితం చేసి విద్య ద్వారా జ్ఞానం కలుగుతుంది జ్ఞానం ద్వారా చైతన్యవంతులమై సామాజికతను తెలుసుకొని మన స్థితిని మార్చుకునే అవకాశం ఉంటుందని పెద్ద ఎత్తున ఉద్యమం చేసి బహుజనులకు బహుద్వేగం అయ్యాడు భారతదేశ రాజకీయాలను ఒక మలుపు తి ప్పి అధిపత్యా కులాల పెత్తనం నిరోధించడానికి బహుజన కులాలను సమీకృతం చేసి పీడిత కులాలకు రాజ్యాధికార రుచిని చూపించిన వార మాన్యశ్రీ కాన్సిరాం. ఈ కార్యక్రమంలో భారత్. బాలు రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ మార్చి 15 (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణానికి చెందిన బిజెపి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాళ్ళ వెంకటేష్ యాదవ్ – మల్లమ్మ గార్ల కుమారుడు అశోక్ కుమార్ యాదవ్ – అంకిత గార్ల వివాహ వేడుల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ సాయి శివ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,కౌన్సిలర్ గాజుల మురళి, నాయకులు మల్లారెడ్డి, అమార్,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మహాసభకు తరలి వెళ్లిన దళ్ నాయకులు

**డా.బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి**

**కంకణ బదులు కావాలి**

**ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న**



**దేవరకొండ మార్చి 15 (వార్త వేదిక సూర్య ):**
భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 99 వ రాష్ట్ర మహాసభ హైదరాబాదులోని శాంతి చక్ర భవనంలోని జరుగనున్న సభకు నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నుండి దళ్ నాయకులు బయలుదేరి అనంతరం మధ్యలో చింతపల్లి మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన ఘనంగా నివాళులర్పించడం జరిగింది, అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 మార్చి 13న మహారాష్ట్ర పూణే నగరంలో. పురుడు పోసుకున్న ఈ సమస్త మనుషులను మనుషులుగా చూడని కాలంలో మంచినీళ్లు కూడా అణగారిన జాతులకు ముట్టుకునే అవకాశం లేకుండా చేసిన అగ్ర బ్రాహ్మణ సమాజంలో అణచివేతను కూకటి వేర్లతో పెగిలించి. సమసమాజ స్థాపన కోసం దళిత బహుజన ప్రజలు భారత రాజ్యాంగం ద్వారా హక్కులను పొందడం కోసం అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సామాజిక స్వాతంత్ర ఉద్యమం గొప్ప చరిత్ర గలదని ఇలాంటి గొప్ప సంస్థలో సైనికులుగా పనిచేయడం చాలా అదృష్టమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు. మహిళ సభ్యులు జిల్లా అంజలి నియోజకవర్గ కార్యదర్శిలు ఖండేల వెంకన్న . అనేపాక సంజీవ కొండమల్లెపల్లి మండల కన్వీనర్ మేదరి. ప్రసాద్ ఎర్ర రవి వరాల పెదరామచంద్రం దూరపల్లి మహేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశం, పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్



దేవరకొండ మార్చి 15 (వార్త వేదిక సూర్య):

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు టౌన్ పై గల ఇస్లావత్ శ్రీ లత, గోవర్ధన్ నాయక్ ల నూతన గృహ ప్రవేశం తో పాటు నవ్య శ్రీ, గీత శ్రీ,భన్వర్ లాల్ గార్ల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్, శ్రీను నాయక్, రాజు నాయక్, నర్సింహ నాయక్, రవి నాయక్, మోతిరాం, పాపన్న, లక్ష్మణ్, రూప్ల నాయక్, కిరణ్ నాయక్, హనుమంతు, పరమేష్, జైపాల్ నాయక్, చిన్ను, జాటోత్ శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో కాన్సీరామ్ 92వ జయంతి



దేవరకొండ, మార్చి 15 (వార్త వేదిక సూర్య):

అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు అంబేద్కర్ రిస్ట్ దళిత సంఘాల జేఏసీ నాయకులు దళితరత్న ఎర్ర ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో కాన్సిరాం 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక భారత రాజకీయ చాణిక్యుడు సోషల్ ఇంజనీరింగ్ పితామహుడు బహుజన సిద్ధాంతకర్త బహుజనుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత తరతరాల బానిసత్వంలో మగ్గిపోతున్న మాటకు విలువలేదు తనువుకు తహతు లేదు అంతిమంగా బతుకుకు భరోసా లేదు సామాజిక సమానత్వం సామాజిక ప్రజాస్వామ్యం అను నినాదంతో దళిత బహుజన వర్గాలను సంఘటితం చేసి విద్య ద్వారా జ్ఞానం కలుగుతుంది జ్ఞానం ద్వారా చైతన్యవంతులమై సామాజికతను తెలుసుకొని మన స్థితిని మార్చుకునే అవకాశం ఉ ంటుందని పెద్ద ఎత్తున ఉద్యమం చేసి బహుజనులకు బహుద్వేగం అయ్యాడు భారతదేశ రాజకీయాలను ఒక మలుపు తిప్పి అధిపత్యా కులాల పెత్తనం నిరోధించడానికి బహుజన కులాలను సమీకృతం చేసి పీడిత కులాలకు రాజ్యాధికార రుచిని చూపించిన వారు మాన్యశ్రీ కాన్సిరాం బామ్ సేఫ్ స్థాపించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మూడు పర్యాయాలు బహుజన రాజ్యాధికారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బహుజనుల గుండెల్లో రారాజుగా నిలిచిన మహానీయుడు ఆయన కన్న కలలను ఇప్పుడు ఉన్న విద్యార్థులు యువత అంబేద్కర్ సిద్ధాంతకర్తలు బహుజనులు మహిళలు ప్రజాస్వామిక వాదులు ఆయన బాటలో నడిచి బహుజన రాజాధికార దిశగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ నాయకులు బుడియాపాక ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఉమ్మడి నల్గొండ జిల్లా ఓలాంపిక్ అసోషియేషన్

# అధ్యక్షుడిగా ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ టౌన్, మార్చి 15 (వార్త వేదిక సూర్య):

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్రీడా వర్గాలు, ప్రజాప్రతినిధులు మరియు అసోషియేషన్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం మరియు సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. క్రీడలు యువత శారీరక–మానసిక దృఢత్వానికి దోహదపడటంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తాయని పేర్కొంటూ, అసోషియేషన్ సభ్యులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోషియేషన్ సభ్యులు, క్రీడా ప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.









## డిగ్రీలు కాదు.. బాధ్యత నేర్పే విద్య కావాలి

**మాతృభాష, విలువలు.. బాధ్యతలతోనే భారత భవిష్యత్తు**

**విద్య అంటే ఉద్యోగం కాదు... సమాజాన్ని నిర్మించే శక్తి**

**ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త**

**డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి**



నల్లగొండ బ్యూరో, మార్చి 15 (వార్తా వేదిక సూర్య )

నేటి భారతదేశంలో విద్య గురించి చర్చ మొదలైతే మూడు ముఖ్యమైన ప్రశ్నలు తరచూ వినిపిస్తున్నాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పాత్ర ఏమిటి ? ప్రైవేట్ విద్యాసంస్థల అవసరం ఎంత ? అలాగే ఇంగ్లీష్ మీడియం మంచిదా ? లేక మాతృభాషలో విద్య మంచిదా అంశం పైన ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో సుమారు 38 శాతం విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని మిగిలిన 62 శాతం విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఇది ఒక స్పష్టమైన వాస్తవం. అంటే విద్యను పూర్తిగా ప్రభుత్వం మాత్రమే నిర్వహించడం సాధ్యం కాదు. సమాజం, సేవాభావం ఉన్న విద్యావేత్తలు, ప్రైవేట్ సంస్థలు కలిసి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఒక్క విద్యార్థిపై లక్ష రూపాయల ఖర్చు... అయినా ప్రశ్నలు ఎందుకు?ప్రభుత్వాలు ఒక్క విద్యార్థిపై భారీగా ఖర్చు చేస్తున్నాయని తెలంగాణలో ఒక్క విద్యార్థిపై సంవత్సరానికి రూ 92,000, రూ. 1,45,000, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 95,000,రూ . 1,50,000 అయినా విద్యా నాణ్యతపై ప్రశ్నలు కొనసాగుతూనే ఉన్నాయన్నా రు. సమస్య ప్రభుత్వమా, ప్రైవేటా అన్నది కాదు. పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతతో కూడిన విద్యా దృష్టి ఉందా లేదా అన్నదే అసలు ప్రశ్న ఐ. ఐ. టి డాక్టర్ ఉద్యోగం" మాత్రమే జీవితం కాదని ప్రస్తుతం కార్పొరేట్ విద్యా సంస్కృతి చిన్న వయస్సు నుంచే పిల్లలకు ఒకే లక్ష్యాన్ని చూపిస్తోందని ఐఐటి డాక్టర్, ఉద్యో గం కానీ సమాజానికి ఒక్క వృత్తి మాత్రమే సరిపోదన్నారు. రైతు కార్మికు డు, శాస్త్రవేత్త,ఉపాధ్యాయుడు వ్యాపార వేత్త ప్రతి వృత్తి సమాజ నిర్మాణంలో సమానంగా అవసరం. పిల్లలు తమ ఆసక్తులు, ప్రతిభలను గుర్తించి ఎదగడా నికి అవకాశాలు కల్పించాలని సూచిం చారు. మాతృ భాషలో పునాది ప్రపంచానికి ఇంగ్లీష్ప్ర పంచంలోని చాలా దేశాలు తమ మాతృభాషలోనే ప్రాథమిక విద్య అందిస్తాయి. మాతృభాషలో చదివితే పిల్లలు విషయాన్ని లోతుగా అర్థం చేసుకుంటారు, ఆలోచించే సామ ర్థ్యం పెరుగుతుందన్నారు. అదే సమయంలో ప్రపంచంతో అనుసం ధానం కోసం ఇంగ్లీష్ నేర్చుకోవడం కూడా అవసరం. కాబట్టి సరైన మార్గం, మాతృభాషలో బలమైన పునాది, తరువాత ఇంగ్లీష్‌లో ప్రావీ ణ్యం. విద్య అంటే విలువలు విద్య అంటే కేవలం డబ్బు సంపాదిం చడం కాదు. పిల్లలకు సంస్కారం, సమాజంపై గౌరవం, ఇతరులకు సహాయం చేసే మనసు నేర్పాలన్నా రు.ఒక వ్యక్తి బాగుపడితే కుటుం బం బాగుపడుతుంది. కుటుంబం బాగుపడితే గ్రామం బాగుపడు తుంది. గ్రామం బాగుపడితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ విలువలను పిల్లలకు మొదటగా నేర్పేది తల్లిదండ్రులే. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలు తమకంటే మెరుగ్గా ఎదగాలని ఆశిస్తారు. అందుకే ప్రతి విద్యార్థి తన జీవితంలో తల్లిదండ్రుల త్యాగాన్ని గుర్తుంచుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలని సూచించారు.విద్య అంటే బాధ్యత, విలువలు, సమాజ సేవ, మానవత్వం.అలాంటి విద్యా వ్యవస్థను నిర్మించగలిగితేనే భారతదేశ భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా మారుతుందని పేర్కొన్నారు.

## హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం అంటే మన హృదయంపై దృష్టి పెట్టి మనసును ప్రశాంతంగా ఉంచే ధ్యానం



నల్లగొండ బ్యూరో, మార్చి 15 (వార్తా వేదిక సూర్య )

హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం మనసును ప్రశాంతంగా ఉంచే ఒక సులభమైన ధ్యాన విధానమని జోనల్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి అన్నారు. పానగల్లోని హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ 20వ వార్షికోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సామూహిక ధ్యానం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రారంభమైన ఆధ్యాత్మిక సాధన పద్ధతి. దీన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందుతుందని అన్నారు.హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం అంటే మన హృదయంపై దృష్టి పెట్టి మనసును ప్రశాంతంగా ఉంచే ధ్యానం. మనలో ఉన్న ఒత్తిడి, ఆందోళన తగ్గించడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆలకుంట్ల నాగరాజు, జిల్లా కోఆర్డినేటర్లు సతీష్, రమేష్, సెంట్రల్ కోఆర్డినేటర్ శ్రీ రామదాసు వెంకటాచారి, ఆశ్రమం ఇన్చార్జి మున్నా, రామచంద్రారెడ్డి,జానారెడ్డి, చైతన్య, మండల విద్యాధికారి అరుంధతి, పూర్వ సెంటర్ కో ఆర్డినేటర్ జి. లక్ష్మి నారాయణ,పూర్వ జోనల్ కో ఆర్డినేటర్ గురునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదల కోసం ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి**



చౌటుప్పల్ మార్చి 15 వార్తా వేదిక సూర్య

పేదల కోసం బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం మందోళ్ళ గూడెం గ్రామంలో బి వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ బూరుగు భరత్ రెడ్డి నేతృత్వంలో మన్సురాబాద్ లోని ప్రసిద్ద్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరంను మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఫౌండేషన్ చైర్మన్ బూరుగు భరత్ రెడ్డి మాట్లాడుతూ..ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే ఒక గొప్ప పుణ్యకార్యం, ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరం ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలు, నిపుణుల సంప్రదింపులు, మందులు ఉచితంగా అందుబాటులోకి వస్తాయని. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడం నాకు ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల పేద ప్రజలు ఆర్థికంగా నష్టపోకుండా, నాణ్యమైన వైద్య సేవలను పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. బి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా మునుముందు పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.నేను చెప్పగానే నా మాటను మన్నించి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ప్రసిద్ద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహకారం మరువలేనిదని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మెడికల్ క్యాంపులో పెద్ద సంఖ్యలో మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు . ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. వైద్య పరీక్షలో అవసరం ఉన్నవారికి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి రాజు, డాక్టర్ మహేష్, డాక్టర్ నితిన్,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సింధుజా రెడ్డి, డాక్టర్ అఫ్రీన్, బూరుగు వెంకటరెడ్డి, ఇట్టబోయిన శేఖర్, బూరుగు చంద్రకళ, బూరుగు రేణుక, రేవతి, కొండే శ్రీశైలం, బూరుగు లెనిన్ రెడ్డి, కందగట్ల శివ, గొర్రె పవన్, చెన్నబోయిన చరణ్, ఇట్టబోయిన శివ, కందటి వంశీ, దేవరకొండ శ్రీధర్, కొండే నరేష్, కొండే శ్రీనివాస్, మన్నె సాలయ్య, కొండే మణికంఠ, మంద లింగారెడ్డి, నంది క్రాంతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి



**ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్**

**స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి**

నల్లగొండ బ్యూరో, మార్చి 15 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఎన్నో ఎన్నికల ప్రచారంలో ఉపన్యాసం చేసిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి ఆచరణ గడప దాటడం లేదన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యారంగంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మరియు సంక్షేమ వసతి గృహాలను మరియు ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యార్థులకు సొంతభవనాలు లేక అద్దె భవనాల్లో అరకురమైన వసతులు విద్యను కొనసాగిస్తున్న విద్యార్థులకు ఈ బడ్జెట్ సమావేశాల్లో నైనా సంత భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలలో విద్యరంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేసి యూనివర్సిటీ విద్యార్థుల ప్రతిభను తుంగలో తొక్కుతున్నటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపరించింది. రాష్ట్రంలో ఉ న్న విశ్వవిద్యాలయాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చొరవ తీసుకొని పరిశోధక కేంద్రాలకు నిలయాలుగా ఉన్న యూనివర్సిటీలను తక్షణమే అభివృద్ధి పరచాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు ఒక్కొక్క యూనివర్సిటీకి ప్రత్యేకమైన గ్రాండ్స్ కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఉన్నాం.రాష్ట్రంలో మరోపక్క స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో రాష్ట్రప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకపక్క ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు మరియు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ప్రత్యక్షమైన ఆందోళనలో పాల్గొంటుంటే రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్లుగా ఉంది తప్ప ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ కులం లోని పేదలకు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుతుందని అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మరచిపోవద్దని హెచ్చరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వై.యస్.రాజశేఖర్ రెడ్డి పేద మధ్య తరగతి విద్యార్థుల చదువుల కోసం తాపత్రయపడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాళ్ల చదువులను నీరు గారిచే విధంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్లో యుద్ధ రంగానికి 30% నిధులు కేటాయించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో వేస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు.




# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## ఐక్య ఉద్యమాలను బలోపేతం చేద్దాం: ఎస్ వీరయ్య


**నల్లగొండ బ్యూరో, మార్చి 15 (వార్తా వేదిక సూర్య)**

కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఎఫ్సిఐ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలలో ముగింపు ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల వలన కార్మిక వర్గానికి అందుతున్న కొద్దిపాటి ప్రయోజనాలను కూడా దూరం చేయడానికి కార్పొరేట్లకు ప్రయోజనాలు కలిగించేందుకు ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరున సమస్యలను తీసుకొని రావడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక వర్గం గత ఐదు సంవత్సరాలుగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిందని అన్నారు కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అన్ని కార్మిక సంఘాలు నిర్వహించగా 30 కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను మా రాష్ట్రాలలో అమలు చేయమని కేరళ పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాలలో అసెంబ్లీ లో తీర్మానాలు చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ఇండస్ట్రియల్ డిస్ప్లే యాక్ట్ 1947 ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యాక్ట్ కలిపి సంఘం పెట్టుకునే హక్కు మీద దాడి చేస్తున్నారని 1926లో బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక హక్కులను వంద సంవత్సరాల తర్వాత మోడీ ప్రభుత్వం హరించి వేయడం అన్యాయమని రేడియన్ గుర్తింపు యజమానులు ప్రభుత్వాల దయాదాక్షిన్యాల కు వదిలేయడం సిగ్గుచేటు అని అన్నారు 300 మంది లోపు కార్మికుల ఉన్న పరిశ్రమల లే ఆఫ్ లాకౌట్ లకు ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండా చేయడం ఐరన్ ఫైర్ సిస్టం ప్రకారం ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ సిస్టం తీసుకురావడం ఉద్యోగ భద్రతకు స్వస్తి పలకడమేనని అన్నారు. ఈ మహాసభలో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తదితర 26 తీర్మానాలను మహాసభ ఆమోదించడం జరిగింది అనంతరం జిల్లా నూతన కమిటీని 55 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి వంగురి రాములు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ ఎండి సలీం డబ్బికార్ మల్లేష్, దండంపల్లి సత్తయ్య అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ

అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి సలీం, కోశాధికారి బి ప్రమీల, ఉపాధ్యక్షులు డబ్బికారు మల్లేష్, చినపాక లక్ష్మీనారాయణ, అవుత సైదులు, దండంపల్లి సత్తయ్య, లకపాక రాజు, మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, పెంజెర్ల సైదులు, అవుట రవీందర్ వల్లపు దాసు భూలక్ష్మి, డి రవి నాయక్, ఎస్.కె బషీర్ మరో 38 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నాయకులు వడ్త్య రమేష్



**దేవరకొండ మార్చ్ 15 (వార్త వేదిక సూర్య):**

ఆదివారం రోజు హైదరాబాద్ నాగోల్ పి బి ఆర్ కన్వెన్షన్ హాల్ జరిగిన బి ఆర్ యస్ పార్టీ ఉద్యమ నాయకులు ఏచ్చ శ్రీకాంత్-హరిణి దంపతుల కుమారుడు రుషీక్ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ పాల్గొని రిషిక్ నీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మల్లయ్య గురువయ్య రావుల వెంకటయ్య రజిని కాంత్ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**బొమ్మలరామరం/వార్త వేధిక సూర్య:**

నాగినేనిపల్లి గ్రామనికి చెందిన కొండ సుగుణ గత వారం రోజుల క్రింద అనారోగ్యంతో మరణించడంతోటి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని చెప్పి నిరుపేద కుటుంబానికి చెందిన వారికి తోచిన సహాయం కింద గ్రామ సర్పంచ్ బట్కీర్ జ్యోతి బీరప్ప 5,000 రూపాయలు,ఉప సర్పంచ్ రామిడి దయాకర్ రెడ్డి 3,000 రూపాయలు 3వాడు సభ్యులు అరిగే సోనీ సాయి 2,000 రూపాయలు మరుయు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయులకు అందరూ కలసి 5,000 రూపాయల మొత్తం 15,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది.





# అంగరంగ వైభవంగా... శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**చౌటుప్పల్ మార్చి 15 వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొదుగాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వినయ్ పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం విద్యార్థులు నృత్యాలు పాటలు పాడారు భక్తులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలక రాజునాగరాజు, (మల్లేష్ )సహాయ కార్యదర్శి ఉ ష్కాగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,సంస్కృతిక కార్యదర్శులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్క జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, సలహ దారులు చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా,గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు,ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# బీజేపీ జిల్లా ఐటీ ఇంచార్జ్‌గా వెంకటరమణ గుప్త నియామకం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 15 (వార్త వేదిక సూర్య) :**



భారతీయ జనతా పార్టీ జిల్లా ఐటీ విభాగం ఇంచార్జ్‌గా వెంకట్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆయనకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగిం చినందుకు జిల్లా అధ్యక్షులకు మరియు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి వెంకట రమణ గుప్త తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట రమణ గుప్త మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలోనూ, డిజిటల్ మాధ్యమాల్లో పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దడంలోనూ శ్రమిస్తానని పేర్కొన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నేటి ఆధునిక యుగంలో ఐటీ విభాగం ఒక "డిజిటల్ సైన్యం" వంటిదని, రాబోయే రోజుల్లో కింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను మరియు పార్టీ కార్యకలాపాలను గ్రాఫిక్స్, వీడియోల రూపంలో సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడం. పార్టీపై లేదా నాయకులపై వచ్చే తప్పుడు వార్తలను (ఫేక్ న్యూస్) ఎప్పటికప్పుడు గుర్తించి, వాస్తవాలను ప్రజలకు వివరించడం. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల ద్వారా యువతను మరియు నూతన ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించడం. ప్రతి గ్రామం మరియు బూత్ స్థాయిలో ఐటీ సమన్వయకర్తలను నియమించి, క్షేత్రస్థాయిలో డిజిటల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తా అన్నారు . ఈ నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ వెంకట రమణ గుప్త కు అభినందనలు తెలిపారు.

# రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా మల్లేష్ యాదవ్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 15 (వార్త వేదిక సూర్య) :**

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యదర్శిగా పొన్నముని మల్లేష్ యాదవ్ నియ మితులయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. తన నియామకంపై మల్లేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మరియు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కష్టపడే సాధారణ కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ బీజేపీ అని కొనియాడారు. తన నియామకం పార్టీలోని ప్రతి కార్యకర్తకు గర్వకారణ మని, ఇది సామాన్యులకు దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్తానని ఆయన స్పష్టం చేశారు. రంగారెడ్డి రూరల్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనకు మద్దతుగా నిలిచిన సీనియర్ నాయకులకు, తోటి కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవా దాలు తెలిపారు. మల్లేష్ యాదవ్ నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

**వలిగొండ; మార్చి 15 (వార్తా వేదిక సూర్య)**





వలిగొండ మండల పరిధిలో పొద్దు టూరు గ్రామానికి చెందిన జింక జంగ మ్మ ఆదివారం అనారోగ్యంతో బాధపడు తూ మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి పూలమాలవేసి, ఆ కుటుంబాన్ని పరామర్శించి వెంటనే వారి కుటుంబ సభ్యులకి ాజీ= ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5000/-రూపాయలు అం దజేశారు. కార్యక్రమంలో, పొద్దుటూరు గ్రామ ప్రముఖులు, పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన లారీ.. ముగ్గురు దుర్మరణం

## ఆరుగురికి గాయాలు

## నల్గొండ జిల్లా దేవతపల్లి గేట్ వద్ద ఘటన

**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం సంభవం అయ్యింది. మండలంలోని దేవతపల్లి గేట్ సమీపంలో అతివేగంగా వచ్చిన ఒక లారీ, ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ విషాద ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా ఒకే ప్రాంతానికి చెందిన వారిగా ప్రాథమిక సమాచారం అందుతోంది. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఎదురుగా వస్తున్న లారీ నియంత్రణ కోల్పోయి ఆటోను ఢీకొట్టడంతో, ఆటో పూర్తిగా ధ్వంసమైంది. లోపల ఉన్న వారు బయటకు రాలేక తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి, పోలీసులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో గాయపడిన ఆరుగురిని చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. దీనివల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. మెరుగైన చికిత్స కోసం అవసరమైతే వారిని హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే దేవతపల్లి గేట్ వద్ద రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ధ్వంసమైన వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## 55 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి



**మోత్కూరు, మార్చి 15 (వార్త వేదిక సూర్య ):** 55 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకా రుల ందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని స్వర్ణ కారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొందపర్తి బాలచారి , కన్నె కంటి శ్రీనివాసచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మండల స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరించడానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కర్ణాకర్ లకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అన్ని విధాలుగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, బంగారం ధరలు పెరుగుతున్న క్రమంలో నవ్వుతూ స్వర్ణకారులకు పెట్టుబడి కొరకు సబ్సిడీపై లోన్ మంజూరు చేయాలని కోరారు. స్వర్ణకారులపై పోలీసులు వేధింపులు నుండి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు అక్కేనపల్లి వెంకటాచారి అధ్యక్షతన జరిగిన మండల నాయకులు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లోజు శివకుమార్ , మండల నాయకులు చేపూరి రాములు, చేపూరి బిక్షం, తొగిటి మనోహర చారి, బాబు చారి, సజ్జనం నాగభూషణం, కొల్లోజు బిక్షమాచారి, ఎం జగన్, నవీన్, షణ్ముఖ చారి, పూర్ణాచారి, శంకర్, , బ్రహ్మాచారి, చోల్లేటి సోమేష్ , నరేందర్, వేణు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న జయశ్రీ



**మోత్కూరు, మార్చి 15 (వార్త వేదిక సూర్య) :**మోత్కూ రు మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయురాలు, కవయిత్రి ప్రజాభారతి సంస్థ మాజీ ప్రధాన కార్యదర్శి మర్రి జయశ్రీ కి జిల్లా రచయిత సంఘం ఆధ్వర్యంలో ఉగాది సాహిత్య పురస్కారం ను భువనగిరిలో సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య, జిల్లా నా య కులు బండి రాజు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన రచనలు గుర్తించి ఉగాది పురస్కారం అందించిన జిల్లా రచయిత సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయిత సంఘం నాయకులు శంకర్, మామిడాల చంద్రశేఖర్, సోమ సీతారాములు,బండారు జయశ్రీ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కాగా జయశ్రీ కి ఉగాది పురస్కారం లభించడం పట్ల ప్రజాభారతి సాహితీ సంస్థ అధ్యక్షులు బోళ్ల హనుమంతు ఆ సంస్థ ప్రతినిధులు తొౌర్ర ఉప్పలయ్య,ఇండ్ల రాంప్రసాద్ కాంబోజు మహేందర్ దబ్బెటి సోంబాబు, బయ్యని వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.

## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలని సిపిఎం నిరవధిక నిరాహార దీక్షలను జయప్రదం చేయండి



**రామన్నపేట,మార్చి 15 (వార్త వేదిక సూర్య ):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని పడకలుగా మార్చి బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగే నిరువదిక నిరాహార దీక్షలో మండల పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. సోమవారం నుండి నిర్వహించే నిరవధిక నిరాహార దీక్షల స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతంలో అనేకమంది పేదలకు వైద్యం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు దుర్భర పరిస్థితిలో కనీస సౌకర్యాలు లేకుండా వెలవెలబోతుందని పాలకుల చిన్నచూపుకు నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తోందని అన్నారు.వైద్యం సక్రమంగా అందక అనేకమంది దూరప్రాంతాలకు పోయి వైద్యం చేయించుకొని ఆర్థిక భారం మోయాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు పోతున్నవని బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాసుపత్రికి నిధులు కేటాయించి నూతన భవన నిర్మించాలని నిర్వహించబోయే నిరవధిక నిరాహార దీక్షలో అన్ని వర్గాల ప్రజలు రాజకీయాల కతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్,కందుల హనుమంతు, గొరిగెసోములు,గాదె నరేందర్,నాగటి ఉపేందర్, వేముల సైదులు,మునికుంట్ల లెనిన్,శానగొండ రాము,కూనూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు బీమా బాండు అందజేత

**- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ సిబ్బందికి సన్మానం**



**ఆత్మకూరు (ఎం), మార్చి 15,(వార్త వేదిక సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంగ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి బీమా బాండ్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల్లో కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ బీమా బాండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో విశేష సేవలు అందిస్తున్న సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలోపంచాయతి కార్యదర్శి ఇంజ నరేష్,వార్డ్ సభ్యులు మచ్చ రాజు, కొమ్ము స్వామి,ఏశబోయిన లావణ్య,ఏశబోయిన సత్యనారాయణ, మచ్చ అండాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముందుండి ప్రభుత్వానికి సహకరిస్తూ గ్రామాభివృద్ధిలో మా వంతు కృషిచేసి సర్పంచ్ కి, గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తామని సర్పంచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## డోన్ బోస్కో హై స్కూల్లో ఇఫ్తార్ విందు



**రామన్నపేట,మార్చి 15,(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని డోన్ బోస్కో హై స్కూల్లో ఆదివారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసం, ప్రార్థనలు, దానం, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్ర కాలమని అన్నారు. మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి జనార్దన్ రావు,.రామన్నపేటపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, రామన్నపేట ఈద్గా కమిటీ చైర్మన్ మొహమ్మద్ వహీద్, ఎనిమిదో వార్డు సభ్యులు మొహమ్మద్ అంజత్, బొడ్డు సురేందర్ రావు ,మహమ్మద్ మన్సురలి, మొహమ్మద్ అన్వర్ మీర్జా, ఇనాయతుల బేగ్ ,మహమ్మద్ షఫీ, మొహమ్మద్ రఫీ దిన్, మొహమ్మద్ ఖాదీర్, మొహమ్మద్ జానీ, మొహమ్మద్ తాహిర్, మొహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకి శివరామకృష్ణ ఉషారాణి పెళ్లి వేడుకలు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, మార్చి 15,(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కుమారుడు కాకి శివరామకృష్ణ , ఉషారాణి వివాహ వేడుక లలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడీ గోపాల్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్,యాదవ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,పోతర్ల తిరుపతయ్య, మహేందర్,సామిడీ చరణ్ రెడ్డి,పెద్దవూర సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య ప్రజా ప్రతినిధులు ప్రజాసేవతో మంచి పేరు తెచ్చుకోవాలి

- **మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత**
- **వైశ్య ప్రజాప్రతినిధుల సన్మాన సభలో మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్నకు ఘన సన్మానం**

**మోత్కూరు, మార్చి 15 (వార్త వేదిక సూర్య):** ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాభిమానంతో గెలుపొందిన ఆర్య వైశ్య ప్రజాప్రతినిధులు ప్రజా సేవతో మంచి పేరు తెచ్చుకోవాలని మాజీ రాజ్య సభ సభ్యులు టీజీ. వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ఇంట ర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం, తెల ంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ముషీరాబాద్ లోని ఆర్యవైశ్య హాస్టల్ లో నిర్వహి ంచిన ఆర్య వైశ్య ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మా న సభ నిర్వహి ంచారు. ఈ సభలో మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నగుప్తాను మెమొంటో అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబా టులో ఉండి పని చేయాలన్నారు., పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, అభివృద్ధి పనులు చేయాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు. మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న గుప్తా గత కొన్నేళ్లుగా ప్రజల్లో ఉండి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెంకన్న భవిష్యత్ మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్య వైశ్య ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సభలో తనను సన్మానించడం పట్ల నిర్వాహకులకు వైస్ చైర్మన్ వెంకన్న గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఐవీఎఫ్ సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గంజి రాజమౌళి, సెంట్రల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ సన్మానం



**గుండాల, మార్చి 15 (వార్త వేదిక సూర్య):** బ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసిన సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వారు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేయడానికి పంచాయతీ సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయడం అభినందనీయం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూల పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది కష్టపడటం వల్లనే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం ఎంతో గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి సన్మానం చేయడం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి సి ఎచ్ సోఫియా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ మరియు పంచాయతీ సభ్యులు అందరూ సహకరిస్తూ ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయడానికి పంచాయతీ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు బాకీ శ్రావణి, చుక్కల లింగయ్య, పాయిలి బాలరాజు పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది దొంతరబోయిన శ్రీను, సోమయ్య, ఎండి మతీన్, నర్సయ్య, వీరయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం గ్రామంలో మంచి స్ఫూర్తిని కలిగించి, గ్రామాభివృద్ధి పట్ల అందరిలో మరింత ఉత్సాహాన్ని పెంచింది. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు...

# గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ ధనలక్ష్మి చందర్ గౌడ్ ఘన సన్మానం



**ఆత్మకూరు (ఎం), మార్చి 15,(వార్త వేదిక సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసిన సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వారు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేయడానికి పంచా యతీ సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయడం అభినందనీయం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే కృషి చేయాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి సన్మానం చేయడం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ మరియు పంచాయతీ సభ్యులు అందరూ సహకరిస్తూ ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయడానికి పంచాయతీ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

కార్యక్రమం చివరలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమం గ్రామ ంలో మంచి స్ఫూర్తిని కలిగించి, గ్రామాభివృద్ధి పట్ల అందరిలో మరింత ఉత్సాహాన్ని పెంచింది. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# 99 రోజుల ప్రణాళికలో భాగంగా పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

- **సదా సుద్దాల అభివృద్ధికి తోడుగా నిలుస్తాం : సుద్దాల సుధాకర్ తేజ**
- **కృషి వుంటే మనుషులు ఋషులవుతారు, మహా పురుషులవుతారు**

**గుండాల, మార్చి 15,(వార్త వేదిక సూర్య):** సుద్దాల 99 రోజుల ప్రణాళికలో భాగంగా సుద్దాల గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, మౌలిక సదు- పాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో విశేషంగా కృషి చేస్తున్న సిబ్బందిని ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామానికి సేవ చేస్తూ నిరంతరం కష్టపడుతున్న పంచాయతీ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ తెలంగాణ ప్రభుత్వ వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వారికి తగిన సేవలను అందించడంలో పంచాయతీ సిబ్బంది ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో విజయవంతం కావడానికి సిబ్బంది కృషి ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ "కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు, మహా పురుషులవుతారు" అని అన్నారు. మనస్ఫూర్తిగా కష్టపడి పనిచేసే వారే సమాజంలో గొప్ప స్థానాన్ని సంపాదిస్తారని చెప్పారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సుద్దాల గ్రామం అభివృద్ధి కోసం తాను ఎప్పటికీ అండగా ఉంటానని సుద్దాల సుధాకర్ తేజ స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడం, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సుద్దాల గ్రామాన్ని అన్ని



రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామానికి సేవ చేస్తున్న పంచాయతీ సిబ్బందిని శాలువాలు కప్పి సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తించి అభినందించారు. గ్రామాభివృద్ధి పట్ల అందరిలో మరింత ఉత్సాహం నింపిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో మంచి స్పందనను కలిగించింది. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ తెలంగాణ వాస్తు సలహాదారుడు సుద్దాల సుధాకర్ తేజ, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడమీద పండరి, ఉప సర్పంచ్ కాసం నాగేష్, సుద్దాల ప్రభాకర్ తేజ, యమ గాని మైసయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎర్ర భాను, ఈల సురేషు, కట్కూరి రేణుక, సింగారపు రామచంద్రు, ఎర్ర భాష, పాల్గొన్నారు..

# సామాజిక అధికారమే కాన్షిరాం లక్ష్యం

- **కక్కిరేణి గ్రామంలో 92వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళి**
- **ప్రొఫెసర్ సోమనబోయిన సింహాద్రి**

**రామన్నపేట, మార్చి 15 (వార్త వేదిక సూర్య):** మండలం కక్కిరేణి గ్రామంలో బహుజన సామాజిక విప్లవ కారుడు మన్యవార్ శ్రీ కాన్షిరాం గారి 92 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి సామాజిక న్యాయ కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించి , సభ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సోమనబోయిన సింహాద్రి గారు మాట్లాడుతూ కాన్సిరాం గారు బహుజన సమాజ్ పార్టీనీ స్థాపించి బహుజనులకు అధికారాని అందించి , రాజ్యాధికార సాధనలో సమాజ్వాది పార్టీ నాయకులైన మూలాయం సింగ్ యాదవ్ తో కలిసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినారు. 1993 లో అధికారాన్ని చేపట్టడంతో సామాజిక విప్లవానికి నాంది పలికినారు. ఇది దేశ చరిత్రలోనే ఊహించని పరిణామం. సాంప్రదాయక రాజకీయ శక్తులకు వణుకు పుట్టించిన విధంగా ముందుకు సాగింది. పార్లమెంట్ పద్ధతిలో పేద, దళిత, మైనారిటీ, వెనుకబడిన తరగతులను అధికారాశీ వైపు నడిపించవచ్చునని రుజువు చేసినారు. ఈనాటి సామాజిక ఉద్యమకారులకు వారి ఉద్యమం ఆదర్శంగా నిలిచింది. పూలే , అంబేద్కర్ , కాన్షీరామ్ మండల్ భావజాలంతో సామాజిక మార్పు సాధ్యమేనని తేలిపోయింది. కుల గణన , రాజ్యంగ పరిరక్షణ, హక్కుల పరిరక్షణ, సామాజిక, ఆర్థిక న్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయినప్పుడే భారత రాజకీయాలలో కుల విముక్తి సాధ్యమవుతుందని సింహాద్రి అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు కలిసి ప్రొఫెసర్ సింహాద్రి గారిని చిరు సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త



వేముల సైదులు , నూకల యాదయ్య , సోమన బోయిన ఆదినారాయణ , భాషకార్ల నరేందర్ రెడ్డి , శిగ రాజు గౌడ్, కన్నెబోయిన యాదయ్య , మల్లేష్ , నరసింహ , అంకిరెడ్డి యాదయ్య ముదిరాజ్, నల్ల ప్రసాద్ , యాదయ్య , స్వామి , చిర్రబోయిన సత్యనారాయణ , వేలిజాల నరసింహ తదితరులు పాల్గొన్నారు..





యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 289
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి సోమవారం, మార్చి 16, 2026

## వినియోదారులు ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకోవాలి



మోత్కూరు, మార్చి 15 (వార్త వేదిక సూర్య ): ఆరోగ్యానికి హానికరమైన వస్తు వుల అమ్మకాలు నుంచి రక్షిం చుకునే హక్కు వ్యాపారుల నుండి రక్షించుకునేందుకు వినియోగదారులు ప్రశ్నించే తత్వమే నేర్చుకోవాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సం ఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడేల్లి పరశురాములు అన్నారు. ఆదివారం స్థానిక సేయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ముఖ్య సలహా దారులు ఎడ్ల నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లె నవీన్, నాయకులు కొక్కుల సత్యనారాయణ , బోయినపల్లి అనిల్ కుమార్, అన్నపురెడ్డి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మోత్కూరు , మార్చి 15 (వార్త వేదిక సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అ ధ్యక్ష, కార్యదర్శులు వనం శాంతి కుమార్, ముషం న రహరి లు అన్నారు. చేనేత సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 23,24,25 తేదీలలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే చేనేత రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడానికి మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ ఆయన నివాసంలో కలవడ ంతోపాటు, సంగారెడ్డి నియోజకవర్గంలోని పెద్దవుర లో సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్ లను ఆదివారం మ ర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలను అందజేసి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షలకు మద్దతు తెలపడంతో పాటు సానుకూలంగా స్పందించినట్లు శాంతి కుమార్ ,నరహరి తెలిపారు.

## ప్రజల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించిన కౌన్సిలర్



మోత్కూరు, మార్చి 15 (వార్త వేదిక సూర్య) : మోత్కూరు మున్సిపాలిటీలో 10 వార్డు పరిది లోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నీరు నిండిపోయి చెత్త చెదారం చేరి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ కాలనీవాసులు ఆదివారం వార్డు కౌన్సిలర్ నల్ల మధు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే తన సొంత ఖర్చులతో జెసిబి తీసుకొచ్చి వెంటనే డ్రైనేజీ సమస్యలను శుభ్రం చేయించారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించిన కౌన్సిలర్ మధుకు ఆ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వకోలు గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు సన్మానం

▶▶ కార్మికులను గౌరవించాలి గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



మహేశ్వరం, మార్చి 15 (వార్త వేదిక సూర్య) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రా మంలో పారిశుద్ధ కార్మికుల సన్మాన కార్యక్రమం కిట్ల పంపిణీ గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికులను గౌర వించేందుకు గ్రామ సర్పంచి బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ, మాదిగ వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం, కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది సబ్బుల్లో షాంపూలు శాలువ కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సెక్రటరీ శ్రీనివాస్ ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ, వాడు మెంబర్స్ బొజ్జం మల్లేష్, మంగ శ్రీనివాస్, రాధా కుమార్, శిరీష మహేందర్, ఆశ వర్కర్,మమత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,







# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ఘనంగా ఇఫ్తార్ విందు

▶▶ హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్ ▶▶ జగ్గారెడ్డి మా అందరి అభిమాన లీడర్- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ▶▶ జగ్గన్న మానవత్వం ఉన్న మనిషి- ఉత్తమ్ కుమార్ రెడ్డి ▶▶ ముస్లిం సోదరులకు నా శు భాకంక్షలు- దామోదర్ రాజనర్సింహ ▶▶ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ షేట్కార్ జగ్గారెడ్డి లు



సంగారెడ్డి వార్త వేదిక సూర్య మార్చి 15: టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వ ర్యంలో సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజన ర్సింహ, జహీరాబాద్ ఎంపి సురేష్ శేట్కార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి మా అందరి అభిమాన లీడర్ అని, ఆపద లో ఉన్నారని తెలిస్తే చాలు ఎవరికైనా సహాయం చేసే గొప్ప మనస్సు ఉ న్నొడన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి గొప్ప మానవత్వం ఉన్న వ్యక్తి అని, గతం లో ఎన్నో ఇఫ్తార్ విందుల్లో పాల్గొ న్నానని ఇంత ఘనంగా నిర్వహించడం ఇక్కడే చూస్తున్నా అన్నారు. మంత్రి దామోదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయా చైతన్య రెడ్డి, భరత్ సాయి రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, చైర్మన్ కూన వనితా సంతోష్, నాయకులు ఆంజనేయులు, సంతోష్, కిరణ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి





మోత్కూరు, మార్చి 15( వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మున్సిపల్ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న లు అన్నారు. ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 8,9 వార్డులలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వార్డు కార్యాలయాలను చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్మెన్ వెంకన్న లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 8,9 వార్డు కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్, కురిమిళ్ళ ప్రమీల ,రాములు, కారుపోతుల వెంకన్న గౌడ్ మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

▶▶ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యంకి వినతి
▶▶ ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి



యాదాద్రి భువనగిరి, మార్చి 15( వార్త వేదిక సూర్య): ఆదివారం నాడు ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు రాబోయే శాసనమండలి సమావేశాలలో తప్పకుండా చర్చిస్తానని విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లా డుతూ. ...తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్య లు ఎదుర్కొం టున్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబ ర్స్మెంట్ 9,300 కోట్లు ఉ న్నవి. ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యా ర్థులు తమ కోర్సులు పూర్తి చేసిన కళాశాలల యాజమాన్యాలు వారి ధ్రువ పత్రాలు ఇవ్వకపోవడంతో వారు పై చదువులు చదువుకోకుండా, ఉద్యోగాలకు వెళ్లకుండా మా నసిక ఇబ్బందులకు గురైతు న్నారు. రాష్ట్రంలో ఉ న్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కావా లంటే ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి 30% నిధులు అవసరం. కావున సమస్యలపై అసె ంబ్లీలో ప్రభుత్వం ఒత్తిడి తేవాల్సిందిగా కోరడం జరిగింది. లేనియెడల జరగబోయే అసెంబ్లీ సమావేశాలను స్తంభిం పచేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో...జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్ మహేందర్ ఏఐఎ స్ఎఫ్ నాయకులు లోకేష్, కళ్యాణ్‌పాల్గొన్నారు.

## శీర్షిక: ప్రజా ఐక్యత గీతం

పర్వత శిఖరములపై పలికిన కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని బోధించి
భావాల సేతువై మానవ హృదయములను కలిపె.

కులమత భేదముల కలుషిత చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె;
విభేద వలయముల విరిచి సమత్వ మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున పరచె.

పేదవాని నిశ్వాసము, ధనవాని గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున మార్మోగె.

సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే చెప్తుంది;
మనసుల నదులన్నియు ఒకే సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి మహాసంగీతమవుతుంది.

కావున కవిత కేవలం పదాల అలంకారముకాదు---
ప్రజల హృదయాలను కలిపే పవిత్ర జ్యోతి అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి శాశ్వత గీతమవుతుంది.



రచన: మంజుల పత్తిపాటి , యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం, చరవాణి 9347042218

# పారిశుద్ధ కార్మికులను గౌరవించాలి

▶▶ సర్పంచ్ మునగపాటి నవీన్
▶▶ పారిశుద్ధ కార్మికుల సేవలు గ్రామానికి ఆదర్శం మహేశ్వరం సర్పంచ్



మహేశ్వరం, మార్చ్ 15 (వార్త వేదిక సూర్య) : మహేశ్వ రం మండల్ కేంద్రంలోని సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో99 రోజుల ప్రణాళికలో భాగముగా గ్రా మ పంచాయతీ మహేశ్వరం కార్యాలయము నందు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అధ్యక్షతన పంచాయతీ పాలక వర్గము గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించడం జరి గింది, అలాగే పంచాయతీ సిబ్బందికి కాస్మోటిక్స్ అయిన సబ్బులు , నూనెలు అందజేయడం జరిగింది, పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం విషయములో గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయ ించడం జరిగింది. ఈ కార్యక్ర మములో సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికుల సేవలు మ రువలేనివి అని ,కార్మికులు గ్రామాన్ని తమ ఆరో గ్యాన్ని లెక్క చేయకుండా ప్రజల ందరూ ఆరోగ్యముగా ఉంచేం దుకు గాను గ్రా మాన్ని శుభ్ర పరిచి ,గ్రామంలో అం టూ వ్యాధులు ప్రబల కుండా గ్రామం అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల సేవ లు అభినం దనీ యము అని కొని యాడారు. పారిశుద్ధ్య కార్మికులకు పం చాయతీ తరుపున మరింత మెరు గైన వసతులు కల్పిస్తా మని తెలిపా రు. ఈ కార్యక్రమములో ఉపస ర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కం సునీ త,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ ,షేక్ అజమ్ , కాడమోని స్వాతి,వత్తుల శాలిని,కాకి పరమేష్,దిద్దెల శ్రీశైలం,ఆకుల వీరబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్, రెవెల్లె చంద్రమౌళి, నాయకులు సున్నం కృష్ణ , పంచాయతీ కార్యదర్శి సుజాత ,పల్లె దవాఖాన డాక్టర్ స్వప్న , హెచ్ ఏ ఎఫ్ డి జి లిల్లి ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com